www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 5 ఆగస్టు 2023

5

తిరుపతి





45 నెలలుగా వేతనాల్లేవు..!

గడ్డి తిని బతకాలా..? : సిఐటియు

కలెక్టరేట్ ఎదుట గ్రీన్‌అంబాసిడర్ల ధర్నా

ప్రజాశక్తి - తిరుచానూరు

సత్యవేడు గ్రామ పంచాయతీలో గ్రీన్ అంబాసిడర్లకు 45 నెలలుగా వేతనాలు ఇవ్వలేదని, గడ్డి తిని బతకాలా? అని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి విమర్శించారు. పంచాయతీ కార్మికులకు వేతనాలివ్వకుండా వేధించడాన్ని నిరసిస్తూ రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టరేట్ల ఎదుట శుక్రవారం ధర్నాలు జరిగాయి. తిరుపతి కలెక్టరేట్ ఎదుట కందారపు మురళి మాట్లాడుతూ కనిష్టంగా అంటే రెండు నెలల నుంచి గరిష్టంగా 45 నెలల వరకూ పంచాయతీ కార్మికులకు వేతనాలు ఇవ్వకుండా వేధిస్తున్నారన్నారు. ఇప్పటికే పంచాయతీ కార్మికులు సకాలంలో వేతనాలు అందక, ఆర్థిక ఇబ్బందులతో, అనారోగ్యంతో రాష్ట్రంలో 175 మంది మృతిచెందారన్నారు. ఎన్నికలకు ముందు కాంట్రాక్టు అనే పదమే లేకుండా చేస్తానని చెప్పిన జగన్మోహన్‌రెడ్డి కార్మికుల దయనీయ స్థితికి కారకుడయ్యాడని విమర్శించారు. గ్రీన్ అంబాసిడర్ అని పేరు పెట్టి వారి జీవితాల్లో పచ్చదనమే లేకుండా చేశారని, పేరు గొప్ప ఊరు దిబ్బలా గ్రీన్ అంబాసిడర్ల వ్యవస్థ తయారయ్యిందని విమర్శించారు. సమాన పనికి సమాన వేతనం చెల్లిస్తామని చెప్పి కనీస వేతనం ఆరు వేలకు మించలేదన్నారు. ఒక కుటుంబానికి ఆరువేల రూపాయలు సరిపోతాయా? అని ప్రశ్నించారు. 680 జీవో ప్రకారం వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కరించని పక్షంలో సమ్మె చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు జి.బాలసుబ్రమణ్యం, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి రాము, యూనియన్ నాయకులు నాగభూషణం, వెంగమ్మ, కిరణ్ పాల్గొన్నారు. అనంతరం డిఆర్ఒ కోదండరామిరెడ్డికి వినతిపత్రం ఇచ్చారు.



టిడిపి కార్యకర్తకు గాయాలు

పాలసముద్రం ఎస్ఐకి గాయాలు

పెద్దిరెడ్డి ఇలాకాలో...

రక్త(ణ) బీభత్సం..!

- రాళ్ల దాడులు, వాహనాలకు నిప్పు
- దాడులను నిరసిస్తూ నేడు వైసిపి బంద్‌కు పిలుపు
- చంద్రబాబు పర్యటన ఆద్యంతం బైపాస్‌లోనే..
- పోలీసులకు, టిడిపి శ్రేణులకు గాయాలు
- పలమనేరు, చిత్తూరుల్లో బాబు పర్యటన రద్దు
- నేడు రేణిగుంట, ఏర్పేడు, శ్రీకాళహస్తి మీదుగా...

ప్రజాశక్తి - పుంగనూరు

చంద్రబాబు పర్యటన నేపథ్యంలో చిత్తూరు జిల్లా మంత్రి పెద్దిరెడ్డి ఇలాకా పుంగనూరులో ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. చంద్రబాబు బైపాస్‌లోనే వెళతారని, పట్టణంలోనికి అనుమతి లేదంటూ పోలీసులు బారికేడ్లు అడ్డుగా పెట్టడంతో టిడిపి శ్రేణులు భారీగా మోహరించి వాగ్వివాదానికి దిగారు. దీంతో మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకూ మూడు గంటల పాటు రణరంగ వాతావరణం నెలకొంది. టిడిపి శ్రేణులపై పోలీసులు లాఠీఛార్జీ చేయడంతో వారు రాళ్లతో దాడిచేశారు. ఈ దాడిలో పలువురు పోలీసులకు, టిడిపి కార్యకర్తలకూ గాయాలయ్యాయి. భాష్పవాయువు ప్రయోగించడంతో పోలీసుల ఎస్కార్ట్ వాహనం, వజ్ర వాహనాలకు టిడిపి శ్రేణులు నిప్పు పెట్టారు. పాలసముద్రం ఎస్ఐ ప్రసాద్‌కు రక్తగాయాలయ్యాయి. గాయపడిన పోలీసులను, టిడిపి శ్రేణులను ప్రథమ చికిత్స నిమిత్తం పుంగనూరు ఆస్పత్రికి తరలించారు. ఏ నిమిషంలో ఏం జరుగుతుందోనని జనం భయం గుప్పెట్లోనే ఇళ్లల్లో తలుపులు వేసుకునే ఉన్నారు. షాపులు మూసేశారు. దాదాపు 500 మంది పోలీసు బలగాలతో భారీగా పుంగనూరును మోహరించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎటువంటి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, పోలీసులకు రెండు పార్టీల నాయకులు, క్యాడర్ సహకరించాలని జిల్లా ఎస్‌పి రిశాంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. దాడులను నిరసిస్తూ వైసిపి శ్రేణులు జిల్లా బంద్‌కు పిలుపునిచ్చారు.

పుంగనూరులో ప్రతి కార్యకర్తకూ అండగా ఉంటా : చంద్రబాబు

పుంగనూరు నియోజకవర్గంలో ప్రతి కార్యకర్తకూ తాను అండగా, తోడుగా ఉంటానని, అందరినీ కాపాడుకుంటానని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. చిత్తూరు జిల్లా పర్యటనలో భాగంగా పుంగనూరు రూరల్ భీమ గాని పల్లి బైపాస్ రోడ్డులో శుక్రవారం బహిరంగ సభ జరిగినది. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ప్రతి కార్యకర్తకూ తాను అండగా ఉంటానన్నారు. కార్యకర్తలు ఎవరూ అధైర్య పడకుండా ఉండాలని పిలుపునిచ్చారు. పిచ్చి పిచ్చి ఆటలు ఆడితే ఇది పోయే పార్టీ అని, మిమ్ములను ,మీ పార్టీని భూస్థాపితం చేస్తామని హెచ్చరించారు. పుంగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి చల్లా రామచంద్ర రెడ్డిని నిండు మనసుతో ఆశీర్వదించాలన్నారు. పుంగనూరు నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు నుంచి అరాచకాల సష్టించడం తప్పితే వారికి మరి ఏమి తెలియదు అన్నారు. ఆయనేమి పెద్ద పుడింగి కాదని బుద్ధి చెప్పే సమయం దగ్గర్లోనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి అమర్ నాథ్ రెడ్డి , పుంగనూరు టిడిపి ఇన్చార్జ్ చల్ల రామచంద్రారెడ్డి, తంబళ్లపల్లి మాజీ ఎమ్మెల్యే శంకర్ తదితరులు పాల్గొన్నారు.



జిజెఎం ఫౌండేషన్ ఛైర్మన్ జగన్‌మోహన్



పోలీసు వాహనాలకు నిప్పు

రౌడీమూకలను చంద్రబాబు రెచ్చగొట్టారు : పెద్దిరెడ్డి

పుంగనూరులో జరిగిన రణరంగంపై మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తిరుపతిలో స్పందించారు. రౌడీమూకలను చంద్రబాబు రెచ్చగొట్టారని, డబుల్ బ్యారెల్ గన్స్ పెట్టుకుని వచ్చారన్నారు. పద్ధతి ప్రకారం చేశారని విమర్శించారు. చంద్రబాబుపై మొదటి ముద్దాయిగా కేసు నమోదు చేయాలన్నారు. దౌర్జన్యానికి పాల్పడిన వారి వివరాలు వీడియోల్లో స్పష్టంగా ఉన్నాయన్నారు. చంద్రబాబు పుంగనూరు లోపలికి రారు, బైపాస్‌లోనే వెళతారని పత్రికా ప్రకటన ఇచ్చారని, కావాలనే పుంగనూరు లోపలికి వెళ్లి రచ్చ చేయాలని చూశారని మండిపడ్డారు. చంద్రబాబు మానసిక స్థితి సరిగ్గా లేదన్నారు. జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న పథకాలతో ఇక గెలవలేనని చంద్రబాబు డిసైడ్ అయ్యారని, మంచి డాక్టర్‌కు చూపించుకుని, ప్రజాస్వామ్య పద్ధతిల్లో ఎన్నికల్లో పోటీ చేయాలన్నారు.

పోలీసులపై దాడి బాధాకరం : ఎస్‌పి

చిత్తూరు అర్బన్: పోలీసులపై దాడులకు పాల్పడిన వారు ఎంతటి వారైన ఉపేక్షించేది లేదని, వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ రిశాంత్ రెడ్డి హెచ్చరించారు. నారా చంద్రబాబు నాయుడు షెడ్యూల్ ప్రకారం పుంగనూరు లోనికి రావడానికి ఎటువంటి అనుమతి తీసుకోలేదని, వారు ఇచ్చిన కార్యక్రమం ప్రకారమే 400 మంది సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు ఏర్పాటు చేశామని, అయితే పుంగనూరులోనికి రాకుండా హైవే పై చిత్తూరు కు వెళ్ళవలసి ఉందన్నారు. శాంతి భద్రతలను దష్టిలో ఉంచుకొని తగిన పోలీసు బందోబస్తుతో బ్యారికేడ్లను ఏర్పాటు చేశామన్నారు. అయినా కొంతమంది అల్లరి మూకలు దౌర్జన్యంగా పుంగనూరులోకి ప్రవేశించి ముందుగానే తెచ్చుకున్న బీర్ బాటిల్స్, కర్రలు, రాళ్ళతో పోలీసుల పైకి దాడికి పాల్పడ్డారన్నారు. సుమారు 2000 మంది అల్లరి మూకలు అమానవీయంగా దాడి చేసారన్నారు. ముందస్తు ప్రణాళికలో భాగంగానే పోలీసులపై దాడులు జరిగాయని, వారిని అడ్డుకునే క్రమంలో మొదటగా బాష్ప వాయువు ప్రయోగించి లాఠీ ఛార్జ్ చేయడం జరిగిందన్నారు. 50 మంది పోలీసులు రాళ్ల దాడిలో గాయపడ్డారని, 13 మందికి తీవ్ర గాయాలయ్యాయన్నారు. రెండు పోలీసు వాహనాలను ధ్వంసం చేసి నిప్పు పెట్టారన్నారు. అల్లరి మూకలపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. గాయపడిన పోలీసులను ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు.

జిల్లా బంద్‌కు వైసిపి పిలుపు

చిత్తూరు అర్బన్: పుంగనూరు ఘటనల నేపథ్యంలో జిల్లా బందుకు వైసీపీ పిలుపునిచ్చింది. చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా పుంగనూరులో పోలీసులు, వైకాపా కార్యకర్తలపై దాడులను నిరసిస్తూ బందుకు పిలుపునిస్తున్నట్లు వైకాపా జిల్లా అధ్యక్షులు భరత్ తెలిపారు. బందులో వైకాపా శ్రేణులు పాల్గొనాలని కోరారు. బందును విజయవంతం చేయాలని చిత్తూరు ఎమ్మెల్యే శ్రీనివాసులు నియోజకవర్గ ప్రజలను కోరారు.

చంద్రబాబు పర్యటనను జయప్రదం చేయండి

రేణిగుంట / శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తిలో శనివారం నిర్వహించనున్న టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు సభను జయప్రదం చేయాలని పట్టణ అధ్యక్షులు విజయ్‌కుమార్ కోరారు. ఎన్టీఆర్ భవన్‌లో విలేకరులతో మాట్లాడుతూ రేణిగుంట మండల పరిధిలో అసంపూర్తిగా మిగిలిపోయిన బాలాజీ రిజర్వాయర్‌ను చంద్రబాబునాయుడు పరిశీలించడానికి వస్తున్నారన్నారు. రిజర్వాయర్ పరిశీలన అనంతరం ఏర్పేడు మీదుగా శ్రీకాళహస్తికి రోడ్డు మార్గంలో వస్తారన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ పరిశీలకులు మలిశెట్టి వెంకటేశ్వర్లు, టీడీపీ నేతలు దశరథాచారి, చెంచయ్యనాయుడు, కంఠా రమేష్ పాల్గొన్నారు. రేణిగుంటలో వై కన్వెన్షన్ సెంటర్‌లో పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు నరసింహయాదవ్, బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి మండల నాయకులతో సమావేశం అయ్యారు. చంద్రబాబు నాయుడు పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.



పుంగనూరులో వైసిపి శ్రేణుల నిరసన

యూనివర్సిటీలో 'ప్రత్యామ్నాయ రోడ్లు' పరిశీలించండి

వీసీ రాజారెడ్డికి వామపక్షాల సూచన

ప్రజాశక్తి - క్యాంపస్

యూనివర్సిటీలో మాస్టర్ ప్లాన్ రోడ్లపై నెలకొన్న వివాదానికి ప్రత్యామ్నాయాలను పరిశీలించాల్సిందిగా వామపక్ష పార్టీల నేతలు ఎస్వీ యూనివర్సిటీ విసి రాజారెడ్డికి సూచించారు. శుక్రవారం సాయంత్రం విసి రాజారెడ్డిని కలిసిన సిపిఎం - సిపిఐ పార్టీల నేతలు పలు అంశాలపై వివరంగా చర్చించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, కందారపు మురళి, జి. బాలసుబ్రమణ్యం సిపిఐ జిల్లా నేతలు రాధాకష్ణ, విశ్వనాథ్, కత్తి రవి, విద్యార్థి సంఘాల నేతలు మాధవ్ కష్ణ, అక్బర్, ఉరుకుందూ, అశోక్ తదితరులతో కూడిన వారు ప్రతినిధి బందంలో ఉన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ఎన్‌సిసి నుంచి వచ్చే మాస్టర్ ప్లాన్ రోడ్డుకు తమకు అభ్యంతరం లేదని, యూనివర్సిటీ మధ్యలో రోడ్డును రద్దు చేయాలని, మొదటి గేటు దగ్గర వేసే మాస్టర్ ప్లాన్ రోడ్డుకు ప్రత్యామ్నాయాలను పరిశీలన చేయాలని సూచించారు. యూనివర్సిటీ, మున్సిపల్ అధికారులు సంయుక్తంగా సమస్య పట్ల సానుకూల దక్పథంతో పరిశీలన జరిపి విద్యా వాతావరణానికి ఆటంకం లేని రీతిలో పరిష్కారానికి ప్రయత్నించాలని వారు కోరారు. ఇందుకు వామపక్ష పార్టీలు మద్దతునిస్తాయని విసికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

ఎస్వీయూ విద్యార్థి సంఘాల ఐక్యవేదిక నిరసన

ఎస్‌వి యూనివర్సిటీలోమాస్టర్ ప్లాన్ ప్రతిపాదనను విరమించుకునే వరకూ ఆందోళనలు నిర్వహిస్తామని ఎస్వీయూ ఐక్యవేదిక నాయకులు హెచ్చరించారు. శుక్రవారం విద్యార్థి సంఘాల సమావేశం సందర్భంగా ప్రకటించారు. ఈ సందర్భంగా ఎస్వీయూ విద్యార్థి సంఘాల ఐక్యవేదిక నాయకులు మాధవ్, ఆర్.కె.నాయుడు, ఆనందగౌడ్, అక్కులప్పనాయక్, శేషాద్రి నాయుడు, మల్లికార్జున, సుందర్, శివశంకర్ నాయక్ , నాగేంద్ర, మహేంద్ర నాయక్ మాట్లాడుతూ:ఎస్వీయూని పరిరక్షించుకోవడం కోసం ఎస్వీయూ పూర్వ విద్యార్థి ,రాష్ట్ర ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును శనివారం కలిసి వినతిపత్రం అందజేస్తామని తెలిపారు. ఈ నెల 7వ తేదీన పూర్వ విద్యార్థులను, అధ్యాపకులను కలిసి ఉద్యమానికి మద్దతు కోరుతామని, 8 న యూనివర్సిటీలో విద్యార్థులతో సంతకాల సేకరణ , 9వ తేదీన అర్ధనగ్న ప్రదర్శన, 10వ తేదీన అంబేద్కర్ విగ్రహం ముందు నల్ల రిబ్బన్లతో మౌన ప్రదర్శన, 11వ తేదీన కలెక్టరేట్ కార్యాలయం ఎదుట భారీ ధర్నా చేయాలని నిర్ణయించామని తెలిపారు. ఈ సమావేశంలో వివిధ విద్యార్థి సంఘాల నాయకులు అక్బర్, అశోక్, ఉరుకుందు, చంద్రశేఖర్ నాయక్, రవి, పథ్వి పాల్గొన్నారు.



వీసీతో వామపక్షాల నాయకులు

ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

ప్రజాశక్తి తిరుపతి సిటీ

తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోగల ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్నన విద్యార్థిని ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం వెలుగు చూసింది. పోలీసుల కథనం మేరకు ... చిత్తూరు జిల్లా బైరెడ్డిపల్లి మండలం కడతట్లపల్లె కు చెందిన భాస్కర్ రెడ్డి కూతురు గీతాంజలి బైరాగపట్టడిలోని ఓ ప్రైవేట్ కాలేజీలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతోంది. హెూమ్ సిక్ హాలిడేస్‌కు వెళ్లి గురువారం సాయంత్రం కళాశాలకు వచ్చిన విద్యార్థి, హాస్టల్ గదిలో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. విద్యార్థి ఎంత సేపటికి స్టడీ అవర్‌కు రాకపోవడంతో అనుమానం వచ్చిన అధ్యాపకులు గదికి వెళ్లి చూసేసరికి, గీతాంజలి ఫ్యానుకు వేలాడుతూ కనిపించింది. దీంతో కాలేజ్ యాజమాన్యం తల్లిదండ్రులకు, పోలీసులకు సమాచారం అందించారు. ఆ విద్యార్థిని హుటాహుటిన రుయా ఆసుపత్రికి తరలించారు. విద్యార్థిని పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



అంబులెన్స్‌లో ఎర్రచందనం రవాణా

10మంది స్మగ్లర్లు, 10 దుంగలు స్వాధీనం

ప్రజాశక్తి - తిరుపతి (మంగళం)

ఎర్రచందనం దుంగలు అక్రమ రవాణా కొత్త పుంతలు తొక్కుతోంది. రోగులకు ఉపయోగించే అంబులెన్సులలో రవాణా చేస్తూ పోలీసుల దష్టిలో కారం కొట్టే ప్రయత్నం చేశారు. చెక్ పోస్టుల వద్ద అంబులెన్స్ సైరన్ వేసుకుని, లోపల రోగి ఉన్నాడని చెప్పి వేగంగావెళ్లిపోయి ఎర్రచందనం అక్రమ రవాణాకు పాల్పడుతుండగా, టాస్క్ ఫోర్సు పోలీసుల దష్టికి వచ్చింది. ముందుగా అందిన సమాచారంతో కర్నూలు డీఐజీ సెంథిల్ కుమార్ ఆదేశాల మేరకు డీఎస్పీ మురళీధర్ అధ్వర్యంలో కడప సబ్ కంట్రోల్ నుంచి ఆర్ఐ చిరంజీవి టీమ్ లోని ఆర్ఎస్ఐ రాఘవేంద్ర బందం బాలపల్లి అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టారని టాస్క్ ఫోర్సు డీఎస్పీ మురళీధర్ తెలిపారు. రైల్వే కోడూరు రేంజిలోని బాలపల్లి ఈస్ట్ రేంజి అటవీ ప్రాంతంలో ఒక వ్యక్తి మోటార్ సైకిల్ మీద కనిపించగా. అతను సమాధానం చెప్పక పోవడంతో, అతనిని తీసుకుని ముందుకు వెళ్లినట్లు తెలిపారు. అక్కడ ఒక అంబులెన్సు కనిపించింది. అంబులెన్సులో ఎర్రచందనం దుంగలను ఎక్కిస్తున్నారు. దీంతో వారిని చుట్టుముట్టే సరికి అక్కడ ఏడుగురు స్మగ్లర్లను అరెస్టు చేశారు. వారిని విచారించిన మీదట నెల్లూరు జిల్లా వింజమూరుకు చెందిన రమణారెడ్డి అనే వ్యక్తి తమిళనాడుకు చెందిన ఏలగిరి అనే మేస్త్రీ ద్వారా కూలీలను సమకూర్చుకుని బెంగుళూరుకు పంపుతారు. అక్కడ నుంచి ప్రసాద్ అనే వ్యక్తి తమిళ కూలీలను తీసుకుని అనంతపురం, గుత్తి మీదుగా తిరుపతి చేరుకుని,అక్కడ నుంచి బాలపల్లి అటవీ ప్రాంతానికి పంపిస్తారని తెలుసుకున్నారు. బాలపల్లిలో దుంగలు తీసుకుని అంబులెన్సులోకి ఎక్కించుకుంటారు. లక్ష్మీనరసయ్య అనే వ్యక్తి అంబులెన్సుకు డ్రైవరుగాను, ప్రసాద్, మహేష్ అనే వ్యక్తులు రోగులుగా నటిస్తున్న ఎర్రచందనం స్మగ్లింగ్ చేస్తున్నారు. ఈ కేసులో మొత్తం 14మంది ఉండగా, 10మందిని అరెస్టు చేశారు. వారిలో కడపకు చెందిన నిమ్మల ప్రసాద్ (49), లక్ష్మీ నరసయ్య (47), పొద్దుటూరు జి.సతీష్ కుమార్ (37), తమిళనాడు తిరువన్నామలైకు చెందిన మరిదిరి (61), గోవిందన్ (45), కాళి (49), జీ.సేతు (35), కాశి (35), హరి (25), రాజు మాణిక్యం (40)లుగా గుర్తించారు. మరో నలుగురు కోసం గాలించడానికి ఆర్ఐ సురేష్ కుమార్ రెడ్డితో ప్రత్యేక టీమ్ నియమించారు. ఈ కేసును తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ లో నమోదు చేసి సీఐ జి.శ్రీనివాసులు దర్యాప్తు చేస్తున్నారు. పట్టుబడిన దుంగలు, వ్యాను కలిపి సుమారు రూ.20లక్షల వరకు ఉంటుందని డీఎస్పీ మురళీధర్ తెలిపారు. ఈ కేసులో కింగ్ పిన్ ల కోసం గాలిస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో ఆర్ ఐ సురేష్ కుమార్ రెడ్డి, సీఐ శ్రీనివాసులు, ఎఫ్ఆర్ ఓ ప్రేమ పాల్గొన్నారు.



ఆన్‌లైన్‌లో మరింత పారదర్శకంగా శ్రీవారి సేవలు : ఈవో

ప్రజాశక్తి - తిరుమల

స్వచ్ఛంద సేవ అయిన శ్రీవారి సేవలో పాల్గొనే భక్తులు సేవ కొరకు ఎవరికీ డబ్బులు ఇవ్వవలసిన అవసరం లేదని, ఆన్ లైన్ విధానం ద్వారా మరింత పారదర్శకంగా శ్రీవారి సేవ కేటాయించడం జరుగుతుందని టీటీడీ ఈవో ఏవి. ధర్మారెడ్డి తెలిపారు. శుక్రవారం ఉదయం తిరుమల అన్నమయ్య భవనంలో జరిగిన డయల్ యువర్ ఈవో కార్యక్రమంలో పలువురు భక్తులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారు. శ్రీవారి సేవ ఆన్ లైన్ ద్వారా మాత్రమే కేటాయించడం జరుగుతుందని, ఎవరైనా డబ్బులు తీసుకుని సేవ తీసిస్తామంటే భక్తులు నమ్మవద్దని ఆయన చెప్పారు. సేవ సాఫ్ట్ వేర్ కచ్చితంగా ఉంటుందని, టీటీడీ సర్వర్ ను ఎవరు హ్యాక్ చేయలేరన్నారు. శ్రీవారి సేవ చేస్తున్న మహిళలను గౌరవప్రదంగా అమ్మ అని పిలవాలన్నారు. 18 మంది భక్తుదల నుంచి ఈవోకు ఫోన్లు వచ్చాయి. తిరుమలలో స్నానపుగదులు అపరిశుభ్రంగా ఉన్నాయని, ప్రతి ఆదివారం మధ్యాహ్నం భక్తి, పౌరాణిక చిత్రాలను స్విబీసీ ఛానల్లో పునరుద్ధరించాలని కోరారు. తిరుపతి, తిరుమలలో లాకర్ సౌకర్యం పెంచాలన్నారు. కల్యాణకట్టలో తలనీలాలు తీసే క్షురకులు డబ్బులు అడుగుతున్నారని ఫిర్యాదు చేశారు. సీనియర్ సిటిజన్ల దర్శనానికి వయస్సు 65 నుంచి 60కి తగ్గించాలని కోరారు. తిరుమలలో ధర్మరథాలు ఆపినా ఆపడం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఈవోలు సదా భార్గవి, వీరబ్రహ్మం, సివిఅండ్ ఎస్ఒ నరసింహ కిషోర్, సిఇ నాగేశ్వరరావు, ఎస్వీబీసీ సిఇఒ షణ్ముఖ కుమార్ పాల్గొన్నారు.



ఆర్డీవోకు వినతిపత్రం ఇస్తున్న యుటిఎఫ్ నేతలు


బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించాలి: యుటిఎఫ్

తిరుపతి టౌన్ : యుటిఎఫ్ రాష్ట్ర సంఘం పిలుపుమేరకు సాయంత్రం 5 గంటల నుండి ఏడు గంటల వరకు తిరుపతి ఆర్డీవో కార్యాలయం ఎదుట యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే ముత్యాల రెడ్డి మాట్లాడుతూ బదిలీలు , పదోన్నతులు పొందిన అనేకమంది ఉపాధ్యాయులకు రెండు నెలలు కాలం గడుస్తున్నా, పిజిటిలుగా వెళ్లిన స్కూల్ అసిస్టెంట్లు, ఎంఈవో 2 గా వెళ్లిన ప్రధానోపాధ్యాయులకు మూడు నెలలు కావస్తున్నా నేటికీ జీతాలు అందని పరిస్థితి నెలకొందన్నారు. తక్షణమే జీతాల సమస్యను పరిష్కరించి ఉపాధ్యాయులకు వేతనాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి కే ముత్యాల రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవరాల నిర్మల, జిల్లా సహాధ్యక్షులు సూర్యప్రకాష్, శ్రీదేవి, కోశాధికారి పత్తిపాటి రమేష్ నాయుడు, జిల్లా కార్యదర్శులు దండు రామచంద్రయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు

ఎస్వీ గోసంరక్షణ ట్రస్టుకు రూ.10 లక్షలు విరాళం

ప్రజాశక్తి - తిరుమల ఒడిశాకు చెందిన శివం కాండేవ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ.10 లక్షలను శ్రీ వేంకటేశ్వర గో సంరక్షణ ట్రస్టుకు విరాళంగా అందించారు. తిరుమల అన్నమయ్య భవనంలో శుక్రవారం ఉదయం సంస్థ ప్రతినిధి తిరుపతికి చెందిన వై.రాఘవేంద్ర ఈ విరాళం డిడిని ఈవో ఏవి.ధర్మారెడ్డికి అందచేశారు.

సన్ ప్రైమ్ హాస్పిటల్ ప్రారంభం



ప్రజాశక్తి-తిరుపతి సిటీ

తిరుపతిలో నూతనంగా ఏర్పాటు చేసిన సన్ ప్రైమ్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ను రాష్ట్ర భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రారంభించారు. స్థానిక ఎయిర్ బైపాస్ రోడ్ లోని అపూర్వ వస్త్రాలయానికి పక్కన ఏర్పాటుచేసిన ఈ ఆసుపత్రి వద్దకు శుక్రవారం చేరుకున్న మంత్రికి ఆసుపత్రి యాజమాన్యం, వైద్యులు స్వాగతం పలికారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం, మంత్రి ఆసుపత్రిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి అధినేతలైన డాక్టర్ గజ్జల మహేష్ రెడ్డి, డాక్టర్ జి టి గణేష్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచ స్థాయి వైద్య సేవలను, సన్ ప్రైమ్ ఆసుపత్రిని ఏర్పాటు చేశామన్నారు. ఇక్కడ అత్యాధునిక వైద్య పరికరాలు, సరికొత్త సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన సౌకర్యాలతో వైద్య సేవలను అందిస్తున్నామన్నారు. 50 పడకల సామర్థ్యం గల ఆసుపత్రిలో కార్డియాలజీ, గైనిక్, ఆర్థోపెడిక్ తదితర అన్ని విభాగాలతో కలిపి మల్టీస్పెషాలిటీ వైద్యం అందిస్తున్నామన్నారు. అందులో 20 పడకలు ఐసియూ కోసం ప్రత్యేకంగా కేటాయించామన్నారు. నాణ్యమైన వైద్యాన్ని తక్కువ ఖర్చుతో రోగులకు చేరువ చేస్తున్నామన్నారు. తిరుపతి నగర మేయర్ డాక్టర్ శిరీష, వైసిపి నాయకులు దొడ్డా రెడ్డి సిద్ధారెడ్డి, స్థానిక కార్పొరేటర్ తూకివాకం శాలిని మహేష్, చిల్లీస్ అంజి, జై చంద్రరెడ్డి, డాక్టర్ కష్ణ సాయి ప్రసన్న, డాక్టర్ అనిత, డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ సుధాకర్ పాల్గొన్నారు.


'చేపల చెరువుపై రాజకీయం వద్దు'

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : తొండమనాడు చేపల చెరువుపై రాజకీయం చేయడం మానాలని కోదండ రామాపురం సర్పంచ్ కే.రామిరెడ్డి టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి బొజ్జల సుధీర్ రెడ్డికి సూచించారు. వాస్తవాలు తెలుసుకోకుండా తొండమనాడు చేపల చెరువు నుంచి స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డికి, వైసీపీ నేతలకు వాటాలు అందుతున్నాయని ఆరోపించడం సరికాదన్నారు. కోదండరామాపురం, కలుజుమిట్ట గ్రామాలకు చెందిన ఆయకట్టు రైతులు శుక్రవారం శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం నిర్వహించి తొండమనాడు చేపల చెరువు నుద్దేశించి బొజ్జల సుధీర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండించారు. తాము కోర్టుకెళ్లి ఆ సొసైటీ చెల్లదంటూ ఉత్తర్వులు తెచ్చుకున్నామని చెప్పారు. అయితే టీడీపీ వర్గీయులు ఈ ఏడాది పట్టాల్సిన చేపలను పట్టనీయకుండా, చేపలు పెద్దవి కాలేదనీ కాలయాపన చేయించారన్నారు. తీరా తామే పట్టుకుంటామని దౌర్జన్యానికి దిగడంతో వివాదం ఏర్పడిందన్నారు. విలేకరుల సమావేశంలో తంగవేలు, మురళి, నాగరాజు, మధు, రంగారెడ్డి పాల్గొన్నారు.



కాటన్మిల్లును పునరుద్ధరించండి : ఎంపి

తిరుపతి టౌన్ : తిరుపతి కాటన్మిల్లును పునరుద్ధరించాలని ఎంపి గురుమూర్తి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం కేంద్ర జౌళిశాఖ మంత్రి పీయూష్ గోయల్తో భేటీ అయ్యారు. తిరుపతి కాటన్మిల్లుతో పాటు హస్తకళల సేవా కేంద్రం ఏర్పాటు గురించి చర్చించారు. పున్న ప్రారంభిస్తే వెయ్యి కుటుంబాలకు జీవనోపాధి కల్పిస్తుందని వివరించారు. త్వరలోనే దేశంలోని 23 కాటన్మిల్లుల గురించి నిర్ణయం తీసుకుంటామని, ఉద్యోగులకు పెండింగ్లో ఉనఏన జీతాలనూ ఇస్తామని ఎంపి తెలియజేశారు.



'సుందర తిరుమల' విజయవంతానికి చర్యలు

తిరుమల : ఆగస్టు 12న నిర్వహించనున్న 'శుద్ధ తిరుమల... సుందర తిరుమల' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జేఈవో సదా భార్గవి అధికారులకు ఆదేశించారు. టిటిడి పరిపాలనా భవనంలో శుక్రవారం ఆమె ఈ అంశంపై సమీక్ష నిర్వహించారు. టిటిడి ఈవో ఎవి ధర్మారెడ్డి పిలుపు మేరకు ఈ ఏడాది మే 13వ తేదీ తొలిసారిగా నిర్వహించిన శుద్ధ తిరుమల సుందర తిరుమల కార్యక్రమం విజయవంతమయ్యిందన్నారు. ఈనెల 12న విద్యార్థులతో నిర్వహించే కార్యక్రమాన్ని అదే తరహాలో సక్సెస్ చేయాలన్నారు. విద్యార్థులకు అవసరమైన తాగునీరు, ఆహారం, టీ, స్నాక్స్ సిద్ధం చేయాలని సూచించారు.

విద్యార్థులకు దిశా చట్టంపై అవగాహన

తిరుపతి సిటీ : గుడ్ టచ్, బ్యాడ్ టచ్, బాల్యవివాహాల గురించి పాఠశాల విద్యార్థులకు దిశా పోలీసులు అవగాహన కల్పించారు. జిల్లా ఎస్పీ పి. పరమేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు దిశా మహిళ పోలీస్ స్టేషన్ డిఎస్పి కాటమరాజు అధ్వర్యంలో మునిసిపల్ హై స్కూల్ నందు వెస్ట్ దిశ టీం మహిళా పోలీసులు విద్యార్థినీ/విద్యార్థులకు, పిల్లలపై జరుగుతున్న నేరాల గురించి శుక్రవారం అవగాహన కల్పించారు. గుడ్ టచ్బ్యాడ్ టచ్, చైల్డ్ మిస్సింగ్ (ఇంట్లోని వారిపై అలిగి వెళ్లిపోవడం), బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ గురించి ఉన్నత పాఠశాల విద్యార్థినీ/విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి చైతన్యవంతులను చేసి, అటువంటి సంఘటనలు ఎక్కడైనా జరిగితే పోలీసులకి వెంటనే సమాచారం అందించాలని తెలిపారు.

వరల్డ్ కప్కు 'థమ్సప్'చే ప్రచారం

తిరుపతి సిటీ : ఐసీసీ పురుషుల క్రికెట్ ప్రపంచ కప్ 2023 కోసం తప్పనిసరిగా చూడాల్సిన విధంగా 'తూఫాన్ ఉఠావో, ప్రపంచ కప్ జావో' ప్రచారాన్ని అధికారిక పానీయ భాగస్వామి థమ్స్ అప్ ప్రారంభించిందని కోకా కోలా ఇండియా అండ్ సౌత్-వెస్ట్ ఆసియా, స్పార్కింగ్ ఫ్లేవర్స్ సీనియర్ కేటగిరీ డైరెక్టర్ టిష్ కాండేనో తెలిపారు. శుక్రవారం అయిన విలేకరులతో మాట్లాడుతూ వినియోగదారులు థమ్స్ అప్పై ఉన్న క్యూఆర్ కోడ్ని స్కాన్ చేయడం ద్వారా డిజిటల్ విజయ నాణేలను సేకరించవచ్చు, ప్రపంచ కప్ మ్యాచ్ టిక్కెట్లను గెలుచుకునే అవకాశాన్ని పొందవచ్చు అన్నారు. ప్రపంచ కప్ సమీపిస్తున్న కొద్దీ తూఫాన్గా మారుతుంది అన్నారు.



సస్యరక్షణతో అధిక దిగుబడులు

ప్రజాశక్తి-ఏర్పేడు: పంటల్లో సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయ సహాయకురాలు భారతి అన్నారు. శుక్రవారం మండలంలోని ఎండీ పుత్తూరు గ్రామంలో పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ కందాటి మోహనప్రియ ఆధ్వర్యంలో పొలంబడి కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో వాలంటీర్లు, గ్రామ రైతులు పాల్గొన్నారు.



చంద్రునికి దగ్గరగా చంద్రయాన్-3

ప్రజాశక్తి-సూళ్లూరుపేట: శ్రీహరికోట రాకెట్ ప్రయోగ కేంద్రం నుండి జులై 14న ప్రయోగించిన చంద్రయాన్-3 మిషన్ చంద్రుని వైపుగా ప్రయాణిస్తుంది. జులై 31వ తేదీ అర్ధరాత్రి వరకు చంద్రయాన్-3 మిషన్ భూమి చుట్టూ ఐదు సార్లు తిరగడం పూర్తి చేసుకుంది.అనంతరం తన ప్రయాణాన్ని ఆగస్టు1వ తేదీ తెల్లవారుజాము నుండి చంద్రుని వైపునకు మళ్లించింది. భూమికి చంద్రునికి మధ్య ప్రయాణిస్తున్న చంద్రయాన్-3 మిషన్ శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు చంద్రుని వైపు ప్రయాణాన్ని మూడొంతులు పూర్తి చేసింది. ప్రస్తుతం లూనార్ ఆర్బిట్ లో ప్రయాణం చేస్తున్న చంద్రయాన్-3 మిషన్ శనివారం సాయంత్రం 7 గంటలకు చంద్రుని కక్ష్య వద్దకు చేరుకుంటుంది. అక్కడ నుండి చంద్రుని చుట్టూ తిరిగే పనిని ప్రారంభిస్తుంది. ఇలా చంద్రుని చుట్టూ ఆరు సార్లు తిరిగిన తరువాత ఈ నెల 17వ తేదీన చంద్రుని సమీప కక్ష్యలోకి చేరుకుంటుంది. ఆ తరువాత 23 వ తేదీ చంద్రునిపై చంద్రయాన్-3 మిషన్ లోని ల్యాండర్ సాఫ్ట్ ల్యాండింగ్ జరుగుతుంది.

సుప్రీం తీర్పు దేశ ప్రజల విజయం



తిరుపతి సిటీ : రాహుల్ గాంధీ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు దేశ ప్రజల విజయమని మాజీ కేంద్రమంత్రి డాక్టర్ చింతా మోహన్ తెలిపారు. స్థానిక రాజీవ్ గాంధీ విగ్రహం ఎదుట కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం టపాకాయలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడో సభలో రాహుల్ గాంధీ అన్న మాటలను వక్రీకరించి, బిజెపి ఆయనపై కక్ష సాధింపులకు పాల్పడిందని. ఏకంగా ఆయన పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దుచేసి, బంగ్లా సైతం యుద్ధ ప్రతిపాదికన ఖాళీ చేయించిందని గుర్తు చేశారు. ఆయన పార్లమెంట్ సభ్యత్వం రద్దు పై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు అనుకూలంగా స్పందించడం శుభపరిణామం అన్నారు. త్వరలో మోడీకి ప్రజలు తగిన విధంగా గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకులు యాదల్లపల్లి గోపి, భాస్కర్, తేజోవతి, శాంతి యాదవ్, షేక్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు వెంటనే పరిష్కరించండి

తిరుపతి టౌన్: ప్రజల వద్ద నుండి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించి, వారు సంతృప్తి చెందేలా చూడాలని నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అధికారులను ఆదేశించారు. జగనన్నకు చెబుదాం, స్పందన, తదితర కార్యక్రమాల్లో ప్రజల నుండి వచ్చిన సమస్యల పరిష్కారంపై నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో అన్ని విభాగాల అధికారులతో శుక్రవారం కమిషనర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. గత వారం వచ్చిన ఫిర్యాదులు వాటిలో ఎన్ని పరిష్కారం అయ్యాయి, కానివి ఎందుకు కాలేదని ఆయా విభాగాల అధికారులను అడిగి తెలుసుకున్నారు. సమస్య పరిష్కరించిన వెంటనే ఫిర్యాదు చేయబడిన వ్యక్తి వద్ద ఫీడ్ బ్యాక్ తీసుకుని ఆన్లైన్లో అప్లోడ్ చేయాలన్నారు. పరిష్కారం కాని వాటిని ఏ కారణం చేత చేయలేదో వారికి తెలపాలన్నారు. అదనపు కమిషనర్ సునీత, డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళిశ్వర్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్ పాల్గొన్నారు.

ప్రభుత్వ స్కూళ్లకు పెడస్టల్ క్యాబినెట్స్ పంపిణీ

ప్రజాశక్తి - సత్యవేడు : శ్రీసిటీ ఫౌండేషన్ చొరవతో తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమాల్లో భాగంగా శ్రీసిటీలోని రాకవర్త్ పరిశ్రమ పరిసర 3 ప్రభుత్వ స్కూళ్లకు రూ.1.5 లక్షల విలువైన 25 పెడస్టల్ క్యాబినెట్స్ (ఆఫీస్ డాకుమెంట్స్, వస్తువులు భద్రపరిచే ర్యాకులు) వితరణ ఇచ్చారు. ఇందులో ఇరుగుళం జడ్పీ హైస్కూల్ కు 11, మాదనపాలెం జడ్పీ హైస్కూల్ కు 11, చెరివి ప్రాథమిక పాఠశాలకు 5 పంపిణీ చేశారు. శుక్రవారం ఉదయం రాకవర్త్ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీరామ్ రాయన, శ్రీసిటీ వైస్ ప్రెసిడెంట్ (ఆపరేషన్స్) రమేష్ కుమార్, ఇతర రాకవర్త్, శ్రీసిటీ ఫౌండేషన్ ప్రతినిధులు మూడు స్కూళ్లను సందర్శించి , వితరణ సామాగ్రిని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందించారు.


ఎస్వీయూతో టీమ్లీజ్ ఎడ్టెక్ లిమిటెడ్ సంస్థ ఒప్పందం

ప్రజాశక్తి-క్యాంపస్: శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంతో ముంబైకి చెందిన టీమ్లీజ్ ఎడ్ టెక్ లిమిటెడ్ సంస్థతో ఆన్లైన్ , దూరవిద్యాసంబంధమైన అంగీకారం చేసుకున్నట్లు వైస్ ఛాన్సలర్ తెలిపారు. "డిస్టెన్స్ లెర్నింగ్ ఆన్లైన్ ప్రోగ్రామ్ మేనేజ్మెంట్" విధానం ప్రకారం కొన్ని కోర్స్ లు దూరవిద్య ద్వారా అందుబాటులోకి ఈ సంస్థ నుంచి వస్తున్నాయని, ఎస్వీయూలో ఈ సంస్థ కార్యాలయం ద్వారా కోర్సులు నిర్వహింపబడుతాయని వారన్నారు. సంస్థ సిఇఓ రోహిత్, డైరెక్టర్ నాగరాజు నాయుడులతో ఎస్వీయూ రిజిస్ట్రార్ ఆచార్య మహమ్మద్ హుస్సేన్ ఒప్పంద పత్రాలపై సంతకం చేశారు.కార్యక్రమంలో డీన్ ఆచార్య అప్పారావు, కోఆర్డినేటర్లు ఆచార్య తవమణి, డా.శ్రీదేవి పాల్గొన్నారు.




రోడ్డు ప్రమాదాల నివారణకు ఎల్ఈడీ దీపాలు

ప్రజాశక్తి -గూడూరు : గూడూరు రెండో పట్టణ పరిధిలోని కూడలి ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు రెండో పట్టణ సీఐ వెంకటేశ్వరావు చొరవతో ఎల్ఈడి లైట్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రెండో పట్టణ సిఐ మాట్లాడుతూ నిత్యం రాత్రి వేళల్లో గూడూరు వెంకటగిరి మార్గంలో, గూడూరు నుండి విందూరు వైపు వెళ్లే మార్గంలో భారీ వాహనాలు వెళుతుంటాయి. ఆ మార్గంలోని కూడల్లో విద్యుత్తు లైట్లు లేనందున ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతుండడంతో విందూరు రోడ్డు జంక్షన్, సివిజి బార్ జంక్షన్, బాలాజీ లెమన్ మార్కెట్ తదితర ప్రాంతాల్లో ఎల్ ఈ డి లైట్లను ఏర్పాటు చేశామన్నారు. ద్విచక్ర వాహనదారులు రోడ్డు నిబంధనలను పాటించి వాహనాలను నడపాలని సూచించారు.



కట్టా సుధాకర్ రెడ్డికి ఏఎంసీ ఛైర్మన్ పరామర్శ

ప్రజాశక్తి-నాయుడుపేట: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కట్టా సుధాకర్రెడ్డిని శుక్రవారం నాయుడుపేట ఏఎంసీ ఛైర్మన్ తంబిరెడ్డి జనార్ధన్రెడ్డి పరామర్శించారు. కట్టా సుధాకర్రెడ్డి కాలుకు శస్త్ర చికిత్స చేసుకుని విశ్రాంతి తీసుకుంటున్నారు. సమాచారం తెలుసుకున్న జనార్దన్ రెడ్డి విజయ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ఆయన వద్దకు చేరుకుని పరామర్శించారు. నాయుడుపేట మాజీ ఏఎంసీ డైరెక్టర్ నాగిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, వైసీపీ నాయకులు పిండుకూరు మధుసూదన్రెడ్డి పాల్గొన్నారు.



సర్వజనులకు అందుబాటులో సార్వత్రిక విద్య

ప్రజాశక్తి-క్యాంపస్: ఆంధ్రప్రదేశ్ ఓపెన్ సర్కిల్లో ప్రభుత్వం సర్వజనులకు సార్వత్రిక విద్యను అందుబాటులోకి తీసుకొచ్చిందని.. చిత్తూరు, నెల్లూరు జిల్లాల రాష్ట్ర సమన్వయకర్త పైడాల రవీంద్రనాథ్ అన్నారు. తిరుపతి జిల్లాలోని ఓపెన్ సర్కిల్ అధ్యయన కేంద్రాల సమన్వయకర్తలకు తిరుపతిలోని ఎస్వీ క్యాంపస్ పాఠశాలలో శుక్రవారం అడ్మిషన్ల ప్రక్రియకు సంబంధించి ఒక్క రోజు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. పరిచయ కార్యక్రమం నిర్వహించి కరపత్రాలను ఆవిష్కరించారు. ఓపన్ సర్కిల్లో పదో తరగతిని 2008-09 విద్యా సంవత్సరం నుంచి ప్రవేశ పెట్టినట్లు చెప్పారు. జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ వి.శేఖర్, తిరుపతి జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్ ఆనందరెడ్డి, తిరుపతి జిల్లాలో అధ్యయన కేంద్రాల సమన్వయకర్తలు, డీఈవో కార్యాలయ సిబ్బంది ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పెద్దిరెడ్డిని కలిసిన సునీల్ చక్రవర్తి



ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): రాష్ట్ర రవాణా శాఖ సభ్యులుగా నియమితులైన ముత్తంశెట్టి సునీల్ చక్రవర్తి శుక్రవారం రాష్ట్ర అటవీ, గనుల, విద్యుత్తుశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. తనకు ఇచ్చిన ఈ బాధ్యతను కృత నిశ్చయంతో నెరవేరుస్తానని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తిరిగి మళ్లీ అధికారంలోకి రావడానికి కృషి చేస్తానని సునీల్ చక్రవర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి నగర పరిధిలోని వేషాలమ్మ గుడి మాజీ ఛైర్మన్ బొడ్డు అశోక్, జిల్లా ఎస్సీ సెల్ నాయకుడు సెల్వకుమార్ పాల్గొన్నారు.

పత్రీజీ మహిళా చైతన్యం సదస్సును జయప్రదం చేయండి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: స్థానిక రోటరీ క్లబ్ వేదికగా శ్రీకాళహస్తి పిరమిడ్ స్పిరుచువల్ సొసైటీ మూమెంట్స్ ఆధ్వర్యంలో ఈ నెల 5, 6 తేదీల్లో నిర్వహించనున్న 'పత్రీజీ మహిళా చైతన్యం' సదస్సును జయప్రదం చేయాలని పిరమిడ్ మాస్టర్లు పిలుపునిచ్చారు. స్థానిక శ్రీకాళహస్తి ప్రెస్క్లబ్లో పిరమిడ్ స్పిరుచువల్ సొసైటీ మూమెంట్స్ ఆధ్వర్యంలో శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాస్టర్లు శివాజీ, గురుస్వామి నాయుడు, శివ మాట్లాడుతూ మహిళా చైతన్యం, శాఖహారం, ధ్యానం ఆవశ్యకతలపై బ్రహ్మశ్రీ పితామహా పత్రీజీ 18 ఆదర్శ సూత్రాలను ఉపదేశించారని చెప్పారు. ఈ 18 ఆదర్శ సూత్రాలపై 5, 6 తేదీలలో జరగబోయే సదస్సులో వక్తలు ప్రజలనుద్దేశించి అవగాహన కల్పిస్తారని చెప్పారు. ధ్యానం, శాఖాహారంతో కలిగే ప్రయోజనాలను ప్రతిఒక్కరూ తెలుసుకోవాలని, పత్రీజీ మహిళా చైతన్య సదస్సును పిరమిడ్ మాస్టర్లు, పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సదస్సులో పాల్గొనే వారికి భోజన వసతి కల్పించామని తెలిపారు. వివరాలకు సెల్: 8688616080, 9032761180, 9989244426, 7674950135 నంబర్లను సంప్రదించాన్నారు. పిరమిడ్ మాస్టర్లు రమ్య, మీర్జా పాల్గొన్నారు.



దళిత రిజర్వేషన్లను కాలరాస్తున్నారు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: పేదల సొమ్మును కాజేసేందుకు కొందరు అగ్ర కులస్తులు దొడ్డిదారిలో దళితులుగా చలామణి అవుతూ ఎస్సీ రిజర్వేషన్లను కాలరాస్తున్నారని జై భీమ్ ఆర్మీ వ్యవస్థాపకుడు పులి శ్రీకాంత్ అన్నారు. అలాంటి వారిపై ఉన్నతా ధికారులు సమగ్ర విచారణ జరిపి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పులి శ్రీకాంత్ శుక్రవారం స్థానిక శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం నిర్వహించారు. కొందరు అగ్ర కులస్తులు తాము ఎస్సీలమని చెప్పుకుంటూ దళితుల రిజర్వేషన్లకు గండి కొడుతున్నట్లు వాపోయారు. అందుకు గుంటకిందపల్లి దళితుల భూ వివాదం సంఘటనే నిదర్శనమని ఉదహరించారు. తాను బీసీ కులానికి చెందిన వ్యక్తినని చెప్పుకున్న వెంకటేష్ ఆచారి ఆయన తండ్రి, మొదటి భార్యపై ఎస్సీ సామాజిక వర్గం తరపున పట్టాదారు పాస్ పుస్తకాలు ఎలా తయారు చేయించాడని ప్రశ్నించారు. రెండో భార్య ఎస్సి కులానికి చెందిన వారని చెబుతున్నా, ఆమెకు పుట్టిన పిల్లలు ఎలా ఎస్సీలవుతారని మండిపడ్డారు. దళితుల సామాజిక అభ్యున్నతి కోసం భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఎస్సీలకు రిజర్వేషన్లు కల్పించారన్నారు. అయితే కొందరు స్వార్థపరులు దొడ్డిదారిలో దళితులుగా చలామణి అవుతూ ఎస్సీ రిజర్వేషన్లకు తూట్లు పొడుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంటకిందపల్లి భూవివాదంలో అగ్ర కులస్తులను ఎస్సీలుగా చేర్చి పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకునేంతవరకు న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు.



ఆడికృత్తిక ఉత్సవాలను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి-పాకాల: సమిష్టి కృషితో ఆడి కృత్తిక ఉత్సవాలను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్రెడ్డి తెలిపారు. మండల అధికారులు, ప్రజాప్రతినిధులతో శుక్రవారం స్థానిక సుబ్రహ్మణ్యస్వామి ఆలయం వద్ద ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్య భక్తులకు ఇబ్బంది కలుగకుండా పటిష్ట భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు. ఆలయం చుట్టూ తక్కువగా స్థలం ఉన్నందున ఎంతటి వారినైనా వాహనాలతో లోనికి అనుమతించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఆలయం వద్దకు వచ్చే ప్రధాన రహదారిపై ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వైద్యులు అందుబాటులో ఉండి భక్తులకు వైద్య సదుపాయాలు కల్పించాలని, భక్తులకు తాగు నీరు, మరుగుదొడ్లు, తలనీలాలు సమర్పించే ప్రాంతాల్లో స్నానం కోసం సరిపడ నీటి సదుపాయం కల్పించాలని తెలిపారు. కార్యక్రమంలో మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



సమస్యల పరిష్కారమే అందరి లక్ష్యం

ప్రజాశక్తి -సత్యవేడు: సమస్యల పరిష్కారమే అందరి లక్ష్యం కావాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ప్రతిమ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్వసభ్య సమావేశాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు తీసుకొస్తున్న సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మార్చడానికి క్షేత్రస్థాయిలో రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దాసుకుప్పం, మదనంజేరి గ్రామంలో మృతి చెందిన పశువులకు బీమా సొమ్ము మంజూరు కాలేదని సర్పంచులు రవి, రెడ్డి, బాలాజీ విన్నవించారు. 104 వాహన సర్వీస్ రాకపోవడంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారని పెద్దఈటిపాకం సర్పంచ్ రూబెన్ వాపోయారు. కార్యక్రమంలో జడ్పిటిసి విజయలక్ష్మి, వైస్ ఎంపీపీలు సరోజిని, వెంకటరత్నమ్మ, కోఆప్షన్ సభ్యురాలు మస్తానమ్మ, మండల వ్యవసాయ సలహా ఛైర్మన్ శ్యాంప్రసాద్ రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.



ఆటోనగర్ స్థల పరిశీలన

ప్రజాశక్తి-గూడూరు టౌన్: గూడూరు రెండో పట్టణ పరిధిలోని గాంధీనగర్ ప్రాంతంలో ఆటోనగర్, ఎం.ఎస్.ఎం.ఈ పార్క్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు గూడూరు ఎమ్మెల్యే వరప్రసాదరావు తెలిపారు. గాంధీనగర్ ప్రాంతంలో ఆటోనగర్ ఏర్పాటుకు ప్రతిపాదించిన స్థలాన్ని శుక్రవారం గూడూరు ఎమ్మెల్యే వరప్రసాదరావు, ఇండస్ట్రియల్ ఏడీ శ్రీనివాసరావుతో కలిసి పరిశీలించారు. ఈ ప్రాంతంలో అన్ని మౌలిక వసతులతో కూడిన ఆటోనగర్ ఏర్పాటు చేస్తామని.. పట్టణంలో ట్రాఫిక్ సమస్య తగ్గుతుందని తెలిపారు. కార్యక్రమంలో వైసీపీ సి.ఈ.సి సభ్యులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు మీరా రెడ్డి, నాసిన నాగులు, బొమ్మిడి శ్రీనివాసులు, సుబ్బానాయుడు, జె.సి.ఎస్ కన్వీనర్ శ్రీహరి, కొట్టు గోవర్ధన్, అన్నం మురళి, అల్తాఫ్, ఆటో నగర్ యూనియన్ అధ్యక్షులు బాషా తదితరులు పాల్గొన్నారు.



నేడు తాత్కాలిక దుకాణాల ఏర్పాటుకు వేలం

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: శ్రీ ద్రౌపది దేవి సమేత ధర్మరాజులస్వామి ఉత్సవాల సందర్భంగా తాత్కాలిక స్టాల్స్, దుకాణాల ఏర్పాటుకు 5వ తేదీన శనివారం ఉదయం 11 గంటలకు పుత్తూరు పురపాలక సంఘ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ కేఎల్ఎంఎన్ రెడ్డి తెలిపారు. ఆసక్తి ఉన్నవారు ధరావతు చెల్లించి వేలంలో పాల్గొనాలని కోరారు.

సత్యనారాయణరెడ్డికి రాష్ట్రస్థాయి పురస్కారం



ప్రజాశక్తి పెళ్లకూరు: విజయవాడలో నిర్వహించిన సహకార బ్యాంక్ ఆప్కాబ్ 60 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వజ్రోత్సవ వేడుకలలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి చేతుల మీదుగా సీఈఓ శంకర్ బాబు తో కలిసి అవార్డుతో పాటు ప్రశాంత పత్రాన్ని నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ఛైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి అందుకున్నారు. జిల్లాలోని రైతులకు డీసీసీబీ ద్వారా సేవ చేయడం ఆనందంగా ఉందన్నారు. ఉమ్మడి జిల్లాలోని బ్యాంకు పరిధిలో గల సంఘాలను లాభల బాటలో నడిపిస్తూ వాణిజ్య బ్యాంకులకు ధీటుగా రుణాలు అందిస్తున్నట్లు ఛైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి తెలిపారు.

ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు పెరిగాయి

ప్రజాశక్తి తిరుపతి సిటీ : జిల్లాలో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు పెరిగాయని, జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాద్ తెలిపారు. తిరుపతిలో మూడు రోజులు పాటు నిర్వహిస్తున్న రాయలసీమ ఆర్గానిక్ మేళాను భారతీయ కిసాన్ సం జాతీయ ప్రధాన కార్యదర్శి మోహన్ మిశ్రా తో కలిసి ఆయన ప్రారంభించారు. స్థానిక ఇస్కాన్ మైదానంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ దేశంలో రోజురోజుకీ ఆసుపత్రుల సంఖ్య పెరుగుతోందని తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో భారత్ పై అనేక రకాల కుట్రలు జరిగాయని, ఇందులో భాగంగా రోజూ ప్రతిఒక్కరూ విధిగా భుజించే ఆహారంపై రసాయన ప్రయోగాలతో ప్రజల ప్రాణాలను హరిస్తున్నారని విచారణ వ్యక్తం చేశారు. విష తుల్య రసాయనాలను పంట పొలాల్లో వాడటంతో భూమి నాశనం కావడమే గాక, ప్రజలకు ప్రకృతి ప్రసాదించిన వక్ష సంపద పశు సంపద నాశనం కావడమే గాక, ప్రజల ఆయుష్షు రోజు రోజుకీ తగ్గుతోందని ఆవేదన చెందారు. రైతు సాధికార సంస్థ మార్కెటింగ్ అధికారి బి. ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కోసం ప్రత్యేక చొరవ తీసుకొని ప్రకృతి వ్యవసాయంలో రైతులను శాస్త్రవేత్తలుగా తయారు చేస్తుందని తెలిపారు. ఆరోగ్యంగా ఉండాలంటే ప్రకతి వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహించాలని తెలిపారు గోదారిత ప్రకృతి వ్యవసాయదారుల వ్యవస్థాపకులు కుమార్ స్వామి మాట్లాడుతూ తిరుపతిలో గత రెండు సంవత్సరాలుగా ఆర్గానిక్ మేళా నిర్వహిస్తున్నామని ఇందుకు ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తుందని తెలిపారు.

ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి ఫ్యాన్ల వితరణ



ప్రజాశక్తి-గూడూరు రూరల్: గూడూరు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో 10 ఫ్యాన్లను శుక్రవారం అందించారు. క్లబ్ అధ్యక్షులు రామకష్ణ స్వరూప్, రోటరీ అసిస్టెంట్ గవర్నర్ మయూరి శ్యామ్ యాదవ్, సెక్రెటరీ శ్రావణ్ కుమార్, దశరధ రామిరెడ్డి, పీడీజీ మునిగిరీష్ , పి.వి. క్రిష్ణయ్య, శ్రీధర్ రెడ్డి, బి.రాంప్రసాద్ బాలకృష్ణం రాజు, జగదీశ్ నాయుడు, కిరణ్ చక్రవర్తి, రవికుమార్, శ్రీధర్ నాయుడు, బలరాంరెడ్డి, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ సందీప్ డాక్టర్ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలే బిడ్డకు శ్రేష్టం



ప్రజాశక్తి-ఏర్పేడు: ఏర్పేడులోని ప్రగతి భవనంలో ప్రపంచ తల్లి పాల వారోత్సవాలను ఐసిడిఎస్ ప్రాజెక్టు-రేణిగుంట ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్య తను వివరించారు. కార్యక్రమం లో ఎంపీడీవో గిడ్డయ్య, సీడీపీవో కష్ణమంజరి, హెల్త్ సూపర్వైజర్ కళావతి, ఏర్పేడు సర్పంచ్ శివయ్య, సూపర్వైజర్ రత్నమ్మ, అంగన్వాడీలు, పాల్గొన్నారు.



రేణిగుంట: రేణిగుంట పట్టణం లోని బుగ్గవీధి అంగన్వాడీ కేంద్రం లో తల్లిపాలు వారోత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ నగేషం, ఈవోపీఆర్డీ వెంకటరత్నమ్మ, వైస్ ఎంపీపీ సుజాత పాల్గొని వైయస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను గర్భిణులు, బాలింతలకు అందించారు. అంగన్వాడీ కార్యకర్తలు, సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

IN THE COURT OF THE VII ADDL DISTRICT JUDGE, GUDUR
G.O.P No 9/2023

In the matter of Minors by namely 1.Desireddy Sai Varshitha Reddy D/o late Ramesh Reddy. Hindu, aged about 16 years, student of intermediate 1 year, residing at Chendodu Village, Kota Mandal Tirupathi Dt. 2. Desireddy Harinadha Reddy son of late Ramesh Reddy, Hindu, aged about 14 years student of 8" class, residing at Chendodu Village, Kota Mandal Tirupathi Dt.
Desireddy, Sumaltha,
Wife of late Ramesh Reddy,
Hindu, aged about 39 years,
House wife, resident of Chendodu Village,
Kota Mandal,
Tirupathi Dt. .....Petitioner
VS
Nill ......Respondents

GENERAL NOTICE

Whereas the petitioner by namely Desireddy Sumatha wife of late Ramesh Reddy. resident of Chendodu Village of Kota Mandal, Tirupathi Dt. filed the petition before this Hon'ble court, prays that to accord permission to the petitioner who is natural guardian/mother of the minor wards by namely 1 Desireddy Sai Varshtha D/o late Ramesh Reddy, Hindu, aged about 16 years, student of intermediate 1 year, 2. Desireddy, Harinadh Reddy son of late Ramesh Reddy. Hindu, aged about 14 years, student of 8" class to sell away the 2/4 joint share of the minor wards along with 2/4" joint shares of the petitioner and her mother-in-law by namely Desireddy Sujathamma over the petition schedule property for total sale consideration at 25,93.800/- to the proposed vendee by namely Somu.Amarendra Reddy son of Seshu Reddy resident of Chendodu Village of Kota Mandal, Tirupathi Dt, who entered in to Agreement of sale Dt 7-2-2023 with a direction to deposit the sale proceeds of the 2/4" share of the minor wards in any nationalized bank till the wards attaining majority and utilize the monthly interest accruing therein. Therefore if any objections to general public, kindly attend before the above this Ho'ble court on 8-8-2023 at 10-30 am hours either personally or through pleader filed your objections. If any objections are not come and filed any of the objections on 8-8-2023, the matter will be decided without objections.

PETITION SCHEDULE

Tirupthi Dt. (Sri Potti Sreeramulu Nellore dt) Kota sub-registration- Kota Mandal-Kota panchayathi area- Kota Bit-1- Village Survey Number 1409 - total extent 20-84 cents- wherein ac 1-05 cents- an extent of 80 ankanams wherein- 57 % ankanams - wherein 29 % ankanams or 236 sq-yards- house site wherein- R.CC roofed house. Within the following boundanes :-
East-House sites of Sk Shujauddin and Sk Gayazuddin, measuring 64-3 feets
West - Street, (Measurements 64 feets)
South-house site of Somu Amarendra Reddy and shops (measurements 36 feets)
North - House site of Desireddy.Ashok Kumar Reddy and tiled house (measuring 36 feets) Within the above said boundanes:- 29.1/2 ankanams or 236 sq yards of house site and house assessment No 1588- R.C.C building 1040 sq-feets and asbestos roofed varanda 364 feets with electrical service connection No 1532 with easementaty rights.

S. Gangi Reddy, M A.B.L
Advocate for the petitioner